శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయికి బంగారు హారం బహుకరణ

బుచ్చి మే 23 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలం లోని పవిత్రపు ణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మ వారికి కడప జిల్లాకు చెందిన హె చ్ శ్రీలక్ష్మీ అనే భక్తురాలు 83 గ్రాముల 160 మిల్లి గ్రాముల విలువైన బంగారు లాంగ్ హారం సమర్పించారు. దేవ స్థాన కార్యనిర్వాహణాధికారి విరుపాక్షుల గిరికృష్ణ దాతలకు స్వామి అమ్మ వార్ల దర్శనం కల్పించారు. ప్రత్యేక పూజలు చేయించారు. దాతలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వైభవంగా వేదగిరి లక్ష్మినరసింహస్వామి రథోత్సవం

నెల్లూరు రూరల్, మే 23, ప్రభాతవార్త నెల్లూ రు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేద గిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నం దు గురువారం నాడు రథోత్సవం ప్రత్యేక అలంకరణలతో అశేష భక్తజన నడుమ గోవింద నామస్మరణలతో మారుమోగింది. నరసింహ కొండ గ్రామ పురవీధుల్లో భక్తులు రథాన్ని లాగి వారి మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా నలు మూలల నుండి వచ్చిన భక్తులతో నరసింహ కొండ కిక్కిరిసింది. ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రో

చ్చారణల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఉభయ కర్తలుగా కీశే చల్లా రామచంద్రరెడ్డి - శేషమ్మ కుమార్తెలు భారతి రెడ్డి, శ్రీకళ, మాధవి లత వ్యవహరించగా పై పూజా కార్యక్రమాలులో జిల్లా దేవాదాయ శాఖ అధికారి జె. శ్రీనివాస రావు, కార్యనిర్వహణాధికారి వి. గిరికృష్ణ, కోవూర్ గ్రూప్ టెంపుల్స్, కార్యనిర్వహణాధికారి కృష్ణ ప్రసాద్, నవాబ్ పేట గ్రూప్ టెంపుల్స్, కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు, అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర నాట్య మండలిచే సత్య హరిశ్చంద్ర వారణాసి సీను, చెన్నకేశవ నాట్య మండలి వారి భవాని సీను భక్తులను అలరించాయి. అదే విధంగా కూర్మ జయంతి సందర్భంగా కూర్మ అవతారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

నెల్లూరు అర్బన్, మే 23, ప్రభాతవార్త ఈవీ ఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలె క్టర్ ఎం హరినారాయణన్, ఎస్పి ఆరిఫ్ హఫీజ్ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం మా ర్గదర్శకాల మేరకు రోజువారీ తనిఖీల్లో భాగం గా గురువారం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అ లాగే స్ట్రాంగ్ రూములను సిసి టీవీల ద్వారా మానిటరింగ్ చేస్తున్న కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేట

నెల్లూరు క్రైమ్,మే 23,ప్రభాతవార్త: ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ హఫుసూదన్ రావును జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ సస్పెండ్ చేశారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా ఉన్న మధుసూదన్ రావు కార్పొరేటర్ కొవాకొల్లు విజయలక్ష్మీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారని నెల్లూరు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్‌తో పాటు ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ తో పాటు ఎన్నికల కమిషన్‌కు టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు.ఎన్నికల ప్రచారానికి సంబంధించి పలు ఫోటోలను,సాక్ష్యాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని పూర్తిస్థాయిలో మధుసూదన్ రావు ఉల్లంఘించారని ఫిర్యాదు చేశారు.సాక్ష్యాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా ఉన్న మధుసూదన్ ను సస్పెన్షన్ చేస్తూ ఎస్పి ఉత్తర్వులు జారీ చేశారు.

సుందరీకరణ పనులను పరిశీలించిన కమిషనర్ వికాస్ మర్మత్

నెల్లూరు కార్పొరేషన్,మే 23,ప్రభాతవార్త: నెల్లూరు నగర సుందరీకరణ పనుల్లో భాగంగా స్థానిక ము త్తకూరు రోడ్డుకూడలి సర్వేపల్లి కాలు వ కట్టపైన నూతనంగా నిర్మి స్తున్న సూర్య నమస్కారాలు వాకింగ్ ట్రాక్ పనులను నగరపాలక సంస్థ కమిషనర్ వి కాస్ మర్మత్,జాయింట్ కలెక్టర్ సేతు మా ధవన్ తో కలిసి గురువారం పరిశీలిం చారు.కార్పొరేషన్ నిధులను వెచ్చించి సూర్య నమస్కారాల ఆసనాల విగ్రహాల ను,ఇతర నిర్మాణ పనులను ప్రణాళికబద్ధంగా నిర్దేశిం చిన గడువులోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధి కారులను కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంజ య్,ముజాహిద్దీన్,ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించిన జిల్లా కమిటీ సభ్యుల బృందం

నెల్లూరు కార్పొరేషన్,మే 23,ప్రభాతవార్త: ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఆదేశములతో సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో చివరి ప్రక్రియను ప్రణీళికబద్ధంగా నిర్వహించాలని కమిటీ అధ్యక్షుడు,117-నెల్లూరు సిటీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ జిల్లా కౌంటింగ్ కమిటీ సభ్యులకు సూచించారుజస్థానిక కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న ముందస్తు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్‌తో కలిసి రిటర్నింగ్ అధికారి,కమిటీ సభ్యులంతా గురువారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలనూ తీసుకోవాలని సూచించారు.కౌంటింగ్ ఎహాళ్లలో చైర్లు,టేబుళ్ల ఏర్పాటు,ఇంటర్నెట్,కేబుల్స్,లాప్ టాప్స్,ప్రింటర్లు,స్కానర్లు,సిసి కెమరాలు వంటి సాంకేతిక పరికరాలు,విద్యుత్ సౌకర్యాలను కల్పించాలని సూచించారు.ప్రాంగణంలో త్రాగునీరు వసతి,పారిశుధ్య నిర్వహణ,బారికేట్ల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్.ఓ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,ఆర్.డి.ఓ మలోలా,అడిషనల్ ఎస్పీ,నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్,ఈ.ఈ చంద్రయ్య,నెల్లూరు రూరల్ తహశీల్దార్,ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కోనలో నృసింహుని కళ్యాణం..కమనీయం

పెంచలకోన(రాపూరు),మే23ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీ నారసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న వార్షిక బ్ర హ్మోత్సవాలలో బాగంగా నాల్గవ రోజైన గురువారం శ్రీపెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి ఆధిలక్ష్మి, చెంచులక్ష్మీ అమ్మవార్లతో కళ్యాణోత్సవం కార్యక్రమా

న్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయం లో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి, శ్రీ అంజనేయ స్వామి వారికి పూలాంగి సేవ నిర్వహించారు.అనంతరం స్వామి అ మ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో,దేవస్థానం అధికారులు ముత్యల తలంబ్రాలు తీసుకోనిస్వామి వారి కళ్యాణ మండపంకు ఉత్సవంలా తీసుకువ చ్చారు. అనంతరం స్వామి వారికి ఉభయదే వేరుల తో తిరుకళ్యాణ మహోత్సవాన్ని వేదపండితులు, వేదమంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణం శాస్త్రోక్తంగానిర్వహించారు. ఈ సంద ర్భం గా స్వామి వారి గుణగణాలు,స్వామి గోత్రాలు, అమ్మవారి గుణగణాలు, అమ్మవారిగోత్రం స్వామి వారి కళ్యాణం జరిగిన తీరును గుంటూరుకు చెందిన పుల్లాభట్ల వెంకటేశ్వర్లు గారు కళ్లకు కట్టినట్టుగా స్వా మి,అమ్మవార్ల కళ్యాణన్ని భక్తులకు అర్థమయ్యే రీతి లో వివరించారు. అనంతరం స్వామి,అమ్మవార్లకు ముత్యల తలంబ్రాలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా పెద్ద ఎత్తున నూతన వదూవరులు,స్వామి కళ్యాణ వేదిక వద్దనే స్వామి వారి కళ్యాణంతో పాటు వివాహాలు చేసుకున్నారు. స్వామి వారికి రూ.83,720 చదివింపులు పెంచలకోనలో స్వామి వారి తిరుకళ్యాణం సందర్భంగా భక్తులు స్వామి వారికి రూ.83,720 రూపాయిలనుచదివింపులుగా ఇచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.స్వామి వారి కళ్యాణ మంపడపానికి పుష్పాలంకరణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరుకు చెందిన పల్లపురెడ్డి పార్వతమ్మ, రామకూరుకు చెందిన కోమ్మూరు కోటేశ్వర రావు,పెనుబర్తి గ్రామానికి చెందిన బండి రాఘవ రెడ్డి,జయలక్ష్మీ, బండి పెంచల నరసా రెడ్డి, అనంతలక్ష్మీ, బండి తిరిపాల్‌రెడ్డి,తేజ దంపతులు వ్యవహరించగా,స్వామి వారి తిరు కళ్యాణానికి ఉభయకర్తలుగా నెల్లూరుకు చెందిన బచ్చు వెంకట పవన్ కుమార్,కోమ్మూరు కోటేశ్వర రావులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ కె. విజయ సాగర్ బాబు,చెంగాళమ్మ దేవ స్థానం ఎసి,బ్రహ్మోత్సవాల పర్యవేక్షకుడు డబ్బు గుంట వెంకటేశ్వర్లు,దేవస్థానం ఎఇ వినోద్ ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, నరసింహ, ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వా మి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, నాగరాజ స్వామి తదితరులున్నారు.

నేటినుండి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

-జిల్లా వ్యాప్తంగా 51 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
-పాల్గొననున్న 25929మంది విద్యార్థులు
-సమస్యల తక్షణ పరిష్కారం కోసం కంట్రోల్ రూం
-సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు
-డిఆర్‌డీసీ వ్యవస్థ రద్దు.
స్పాట్ వాల్యూషన్ కేంద్రాలకు స్వస్తి
-ఆర్ఐఓ డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు వెల్లడి

నెల్లూరు,మే23 ప్రభాతవార్త-విద్య నేటి నుండి జి ల్లా వ్యాప్తంగా ఇంటర్ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నామని , ఈ పరీక్షల నిర్వ హణకు ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయటం జరి గిందని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐఓ) డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నా రు .గురువారం నగరంలోని స్థానిక ఆర్ఐఓ కార్యా లయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ పరీక్షల నిర్వ హణ కోసం 51 కేంద్రాలను ఏర్పాటుచేయటం జరి గిందని , 25929మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొననున్నారని తెలిపారు. ఇందులో ప్రథమ సంవత్సరం విద్యార్థులు జనరల్,ఒకేషనల్ కలిపి 20317 కాగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5612 మంది ఉన్నారన్నారు. ప్రదమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 గం టల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మ ద్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 నిముషాల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్క నిముషం ఆలస్యమయినా కేంద్రాలోనికి అనుమతించటం జరగదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు దీనిని గమనించాలన్నారు. అలాగే జిల్లాలోని పరీక్షా కేంద్రా ల్లో 7 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామని, ఎ టువంటి అవాంచనీయ సంఘటనలను జరుగకుండా

గట్టి బందోబస్తు ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. అలాగే సిసి కెమెరాలను కూడా ఏర్పాటుచేశామ న్నా రు.పరీక్షల నిర్వహణలో ఏర్పడే సమస్యలను తక్ష ణం పరిష్కరించేందుకు తమ కార్యాలయంలో కం ట్రోల్‌రూంను ఏర్పాటుచేయటం జరిగిందని, 08 61-2320312 నెంబర్ కు కాల్ చేసి వారి సమస్య లను తెలపవచ్చన్నారు. బోర్డు ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు పరీక్షల నిర్వహణలోస్వల్ప మార్పులు చేయటం జరిగిందన్నారు. గతంలో ఉన్న డిపార్టుమెంట్‌ల్ అధికారి స్థానాన్ని రద్దుచేసి అన్నీ కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లతోపాటూ అడిష నల్ చీఫ్ సూపరింటెండెంట్ లను నియమించటం జరిగిందని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో జవాబు పత్రాల మూల్యాంకనం కోసం నిర్వహిస్తున్న క్యాంప్ సిష్టమ్‌ను రద్దుచేయటం జరిగిందని దీని స్థానంలో ఆన్‌లైన్ విధానాన్ని తీసుకురానున్నమన్నారు. ఈ అంశాలపై సబ్జెక్టుల వారీగా లెక్చరర్స్‌కు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షల నిర్వహ ణలో ఎటువంటి అవకతవకలు జరుగకుండి సిట్టంగ్ స్క్వాడ్, ఫ్లైయింగ్‌స్కాడ్స్, బృందాలను ఏర్పాటు చేశామని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్నీ పరీ క్షా కేంద్రాల్లో మౌళిక వసతులైన మంచి నీరు, ఫర్నీ చర్, వంటి సౌకర్యాలు కల్పిచామన్నారు. విద్యా ర్థు లు ఎటువంటి ఆందోళన చెందకుండా పరీక్షలకు హా జరు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిఈసి సభ్యులు దీన్‌దయాళ్,పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు

రాజకీయ పార్టీలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
జూన్ 4వ తేది ఉదయం 8 గంటలకు కౌంటింగ్ మొదలు
ఏజెంట్లు, అభ్యర్థులు ఒక గంట ముందే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలి
సెల్ ఫోన్లు అనుమతించబడవు
కౌంటింగ్ కేంద్రం బయట జడ్పి స్కూలులో వాహనాల పార్కింగ్
రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకరించాలి
జిల్లా ఎన్నికల అధికారి ఎం. హరి నారాయణన్

నెల్లూరు అర్బన్, మే 23, ప్రభాతవార్త భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలో సా ర్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాం తంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడు తు న్నామని, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేం దుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం సాయం త్రం నెల్లూరు మున్సిపల్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి జూన్ 4వ తేది కౌంటింగ్ ప్రక్రియకు చేపడుతున్న ఏర్పా ట్లను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4వ తేది ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలుకానుందని, రాజకీయ పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఒక గంట కంటే ముందుగానే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్ లేదా అభ్యర్థి సమక్షంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూము ల సీలు ఓపెన్ చేస్తామని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రి యను పరిశీలించేందుకు నలుగురు కౌంటింగ్ అబ్జ ర్వర్లను ఎన్నికల సంఘం నియమించిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలోనికి సెల్ ఫోన్లు అనుమతించ బడవని, సెల్ ఫోన్లను డిపాజిట్ కేంద్రంలో అంద జేసి లోనికి రావాలన్నారు. అలాగే కౌంటింగ్ కేం ద్రం బయట జిల్లా పరిషత్ హైస్కూ ల్‌లో వాహ నాల పార్కింగ్‌కు ఏర్పాటు చేశామని, అ భ్యర్థుల వాహనాలతో పాటు అన్ని వాహనాలను అక్కడి వరకే అనుమతిస్తామని కలెక్టర్ స్పష్టం చేశా రు. జిల్లాలోని 8 నియోజకవర్గాలకు సంబంధించి ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి ఓట్ల లెక్కింపు నకు 14 ఈవీఎం టేబుళ్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు మరో రెండు టేబుల్‌లు, ఒక ఆర్‌వో టేబుల్ మొత్తం 17 టేబుల్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. నెల్లూరు పార్లమెంట్ సెగ్మెంట్‌కు సంబంధించి 14 ఈవీఎం టేబుల్స్, ఒక ఆర్ఓ టేబుల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నెల్లూరు పార్లమెంట్‌కు సంబంధించి పోస్టల్ బ్యాలె ట్ ఓట్ల లెక్కింపు విడిగా జరుగుతుందని, ఇందుకు 14 టేబుల్స్, ఒక ఆర్ఓ టేబుల్ ఏర్పాటు చేస్తు న్నట్లు చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు ఆరు టేబుల్‌లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఒక్కొక్క టేబుల్ దగ్గర కౌంటింగ్ సూపర్వైజర్,ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారన్నారు. జూన్ ఒకటో తేది సాయంత్రం ఐదు గంటల్లోగా కౌంటింగ్ ఏజెంట్లకు సంబంధించి ఫామ్ 18ను ఆర్‌వోలకు అందించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉంటుందని, ఎన్నికల సంఘం నిబంధనలను తప్పకుండా పాటించాలని చెప్పారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులను ప్రతి రోజు స్ట్రాంగ్ రూములను పరిశీలించేలా స్ట్రాంగ్ రూమ్ బయట సిసి టీవీలు ఏర్పాటు చేసి టెంటు వేశామని,ఈ అవకాశాన్ని అభ్యర్థులు, ప్రతినిధులు

వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు ఉదయం 11 గంటలకు స్ట్రాంగ్ రూమ్‌లకు వేసి ఉన్న సీల్‌ను పరిశీలించుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు జిల్లా కౌంటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, వైసిపి ప్రతినిధి సుబ్బారావు, టిడిపి నుంచి సురేంద్రబాబు, బిజేపి నుంచి శ్రీనివాస్, సిపిఎం నుంచి అజయ్, కాంగ్రెస్ నుంచి బాల సుధాకర్, బీఎస్పీ నుంచి శ్రీరామ్, ఆఫ్ నుంచి ధరణి కుమార్ ప్రతినిధులుగా పాల్గొన్నారు.

దైవ దర్శనానికి వెళ్లి లారీని ఢీకొన్న కారు

ఒకరు మృతి.నలుగురికి తీవ్ర గాయాలు

దుత్తలూరు,మే 23,ప్రభాతవార్త: దుత్తలూరు మం డలం దుత్తలూరు సమీపంలోని 565 జాతీయ రహదారిలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమా దంలో అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగు రికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రకాశం జిల్లా సి యస్ మండలం ఉప్పలపాడుకు చెందిన ఒక కుటుం బానికి చెందిన మొక్కు తీర్చుకునేందుకు కారులో తిరుమలకు వెళ్లారు.అక్కడ మొక్కు తీర్చుకొని తిరిగి వస్తుండగా దుత్తలూరు సమీపంలోని ఇటుక బట్టీల వద్దకు వచ్చేసరికి మార్కాపురం నుంచి చిత్తురు కు పాలతో వస్తున్న లారీని వేగంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న సాఫ్టవేర్ ఇంజనీర్ పాలగిరి వెంకటేశ్వర్లు రెడ్డి(3) అక్కడికక్కడే మృతి చెందాడు.కారులో ఉన్న మృతుని భార్య మంజు లత,తండ్రి సుబ్బారెడ్డి,తల్లి నారాయణమ్మ,అక్క కొ డుకు అభినందన్ రెడ్డి తీవ్ర గాయాలయ్యా యి. మృతునికి గత ఐదు నెలల క్రితమే వివాహం అయి నట్లు బంధువులు తెలిపారు.కారు వేగంగా ఢీకొ నడంతో కారు నుజ్జు నుజ్జు అయ్యింది.వెంకటేశ్వర్లు రెడ్డి డ్రైవింగ్ సీట్లోనే ఇరుక్కుపోయాడు.పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై ఉమాశంకర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదే హాన్ని స్థానికుల సహాయంతో అతి కష్టం మీద బయటకు తీశారు.తీవ్ర గాయాలైన మిగిలిన నలు గురిని ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు 108లో తరలించారు.వారి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించా రు.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి చేస్తున్నట్లు ఎస్సై ఉమాశంకర్ తెలిపారు.

బాధితుల్ని పరామర్శించిన టిడిపి నాయకులు

కావలి, మే 23 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం సర్వాయపాళెం పంచాయతీలోని మాతినవారిపాలెం గ్రామంలో సుమారు 20 మందికిపైగా ప్రజలకు కలుషిత నీరు తాగి వాంతులు, విరోచనాలు కావడంతో కావలిలోని ప్రముఖ డాక్టర్ ఉమాచంద్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు సర్వాయపాళెం టిడిపి నాయకులు ఉప్పాల వెంకయ్య, బ్రహ్మయ్య, పట్టణ టిడిపి నాయకులు తిరివీధి ప్రసాద్, ఉప్పాల శ్రీనివాసులు వైద్యశాలకు వెళ్లి బాధితులను పరామర్శించారు. డాక్టర్ ఉమాచంద్ నుండి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని టిడిపి నాయకులు కావ్య కృష్ణారెడ్డితో ఫోన్‌లో మాట్లాడి తెలిపారు. ఆయన డాక్టర్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. బాధితులకు మనోధైర్యం ఇచ్చారు.

వైశాఖ బుద్ధపూర్ణిమ వేడుకలలో డాక్టర్ చీదరాల

బుచ్చి మే 23 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన డాక్టరేట్ అవార్డు గ్రహీత చీదరాల చెన్నయ్య బెంగుళూరు నగరం గాందీనగర్‌లోని మహాబోధి సొసైటీలో గురువారం ఉదయం పాల్గొన్నారు. బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రధానకార్యదర్శి బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ నివాసి డాక్టర్ చీదరాల చెన్నయ్య 2568 వ బుద్దిపూర్ణిమ వేడుకలకు హాజరై ఆహార పదార్థాలు అందజేశారు. అనంతరం మహాబోధి సొసైటీ బెంగుళూరు వారికి 2 వేలు డోనేషన్ అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతు వైశాఖ బుద్దిపూర్ణిమ వేడుకలలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.గౌతమ బుద్దిన మార్గం చాలా గొప్పదని ఆయన ప్రశంసించారు.

ఉలవపాడు గ్రంధాలయం విద్య, మనోవికాసానికి ప్రాధాన్యత
కోటిరెడ్డి సుచరితారెడ్డి

ఉలవపాడు, మే 23, ప్రభాతవార్త : ఉలవపాడు శాఖా గ్రంధాలయం విద్య, మనోవికాసానికి ప్రాధాన్యతని ఎంతో ఆదర్శప్రాయంగా నడపబడుతుందని, ఏటేటా నిర్వహించే గ్రంధాలయ వారోత్సవాలలో ప్రతి రోజు ఏదో ఒక కొత్త కార్యక్రమాలను నిర్వహిస్తూ పాఠకుల మన్ననలు పొందుతున్నారని గ్రంధాలయ భవనం దాత కోటిరెడ్డి సుచరితా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాజాగా పిల్లలకు వేసవి సెలవుల సందర్భంగా ప్రత్యేకంగా వేసవి విజ్ఞాన తరగతులు ఈ గ్రంధాలయంలో కొనసాగుతాయని, ప్రతి రోజు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వచ్చి గ్రంధాలయంలో జరిగే ప్రత్యేక తరగతుల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో పాటు ఇక్కడ అందుబాటులో ఉన్న వివిధ రకాల పుస్తకాల గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారని, అంతే కాకుండా ఇంగ్లీష్ మీద మంచి పట్టు సాధించాలని మంచి క్రమశిక్షణతో చదువుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా విద్యార్థులతో నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, జనరల్ నలెడ్జ్ పుస్తకాలు చదివించి అనంతరం పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసే క్రమంలో స్లిప్పింగ్ పోటీలు నిర్వహించామని ఇప్పటి వరకు జరిగిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు వచ్చే ఆదివారం బహుమతులు అందజేస్తామని గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంధాలయంలో జరిగే ప్రతి సాంస్కృతిక కార్యక్రమాలకు సుచరితారెడ్డి సహకారం ఎనలేనిదని ఎల్లవేళలా ఆమెకు రుణపడి ఉంటామని గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు తెలిపారు. అనంతరం గ్రంధాలయంలో విద్యార్థినీ, విద్యార్థుల సమక్షంలో గ్రంధాలయ భవనం దాత సుచరితారెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి 40 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగిందని గ్రంధాలయాధికారి దాసరి కోటేశ్వరరావు తెలిపారు.

ఘనంగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం 10వ వార్షికోత్సవ వేడుకలు

నెల్లూరు టౌన్, మే23, ప్రభాతవార్త : సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటై పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నెల్లూరు నగరంలోని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ కార్యాలయం నందు గురువారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయినందున సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అను నామకరణంతో సంఘాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ చైతన్య సభ్యులు, సేవా కార్యక్రమాలు, అన్నదానం, వస్త్రధానం, అగ్నిప్రమాదాలతో గృహోపకరణాలు తదితర వస్తువులు కోల్పోయిన వారికి నిత్యవసర సరుకులు అందజేయడంతో పాటు ధన సహాయం, పేద విద్యార్థులకు ధన సహాయం, దుస్తులు, బక్సు వంటి సహకారాలు రాష్ట్ర వ్యాప్తంగా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బీసీలకు ప్రభుత్వం ద్వారా అందే రాయితీలు ఎలా వస్తాయో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడమైందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా చలివేంద్రాలు సేవా కమిటీ ద్వారా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేఘానంద దంత వైద్యశాల అధినేత డాక్టర్ శ్రీకర్ యాదవ్ మాట్లాడుతూ సంఘం సభ్యులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. శ్రీ వెంకటేశ్వర్లు, వి.శ్రీనివాసులు, పి.సుబ్బయ్య, పి.జ్యోతి, ఏ.రాము, కే.జయరామరాజు, పి.విజయ్‌కుమార్, ఎస్.చంద్ర, కే.సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకర్ యాదవ్, పి.సుబ్బయ్య, జ్యోతి దంపతులను శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

ఈ నెల 27 నుండి పాలిటెక్నిక్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

కావలి రూరల్, మే 23 ప్రభాతవార్త : పాలిటెక్నిక్ ప్రవేశాలకు సంబంధించి 2024-25 విద్యా సంవత్సరానికి గాను షెడ్యూలును విడుదల చేశారని కావలి రూరల్ మండలం రుద్రకోటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ తెలిపారు. ఈ నెల 24వ తేది నుండి జూన్ 2వ తేది వరకు పది రోజుల పాటు విద్యార్థులు ఆన్‌లైన్ ప్రాసెసింగ్ కోసం ఫీజు చెల్లించాల్సి వుంటుందని తెలిపారు. దృవపత్రాల పరిశీలన ఈ నెల 27 నుండి జూన్ 3వ తేది వరకు 8 రోజుల పాటు చేపడుతున్నారని తెలిపారు. ఆప్షన్ల నమోదు కోసం ఈ నెల 31వ తేది నుండి జూన్ 5వ తేది వరకు సమయం కేటాయించినట్లు తెలిపారు. ఆప్షన్లలో మార్పుకు జూన్ 5వ తేది నిర్దేశించడం జరిగిందని తెలిపారు. సీటు ఎలాట్‌మెంట్‌కు జూన్ 7వ తేది నిర్దేశించగా, జూన్ 10వ తేది నుండి 14వ తేది వరకు ఆన్‌లైన్ విధానంలో విద్యార్థులు సెల్ఫ్ జాయినింగ్ అయి కళాశాలలో రిపోర్టు చేయాల్సి వుంటుందని తెలిపారు. జూన్ 10వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నిక్ క్లాసులు ప్రారంభమవుతాయని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రవేశాల కొరకు జరుగు ఆన్‌లైన్ వెబ్ కౌన్సిలింగ్‌ను కావలి రుద్రకోటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పైన తెలుపబడిన తేదిలలో జరుగుతుందని ఆయన తెలిపారు.

చిన్నారులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

కోవూరు, మే 23 ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు క్రమం తప్పకుండా మెనూను వారికి అందజేయాలని ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి తెలిపారు. కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రం నిర్ణీత వేళలైన 8 గంటల నుంచరి 12 గంటల వరకు తప్పనిసరిగా ఉండాలన్నారు. అదేవిధంగా గర్భవతులు, బాలింతలు ఉన్న ప్రాంతాల్లో గృహ సందర్శన చేసి వారు సకాలంలో పౌష్టికాహారం తీసుకునేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపే వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

కోవూరు, మే 23 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఇటీవల 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు క్రమం తప్పకుండా ప్రతిరోజూ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి పర్యవేక్షణలో క్లాస్ టీచర్లు శిక్షణ అందిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 82 శాతం ఫలితాలు ఈ పాఠశాల విద్యార్థులు సాధించడం జరిగింది. ప్రస్తుతం రాబోయే సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిల్ అయిన వారందరినీ ఉత్తీర్ణులను చేసి వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి నూరుశాతం ఫలితాలు సాధించాలనే తపనతో అటు ప్రధానోపాధ్యాయులు, ఇటు ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉచితంగా పాదాచారులకు, ప్రజలకు మజ్జిగ అందజేత

కావలి, మే 23 ప్రభాతవార్త : కావలి పట్టణం దక్షిణంపేట శ్రీ కోదండరామస్వామి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం లో గురువారం పాదాచారులకు, ప్రజలకు మజ్జిగ అందజేశారు. పంగా శివారెడ్డి, ఉషబన్, పంగా వెంగళ్‌రెడ్డి, విజయలక్ష్మి దంపతుల దాతృత్వంతో ఈ రోజు మజ్జిగ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు చలివేంద్ర బాధ్యులు ధన్యవాదాలు తెలిపారు.

కొనలేం...తినలేం...
పెరగిన చికెన్, కోడిగుడ్ల ధరలు

కోవూరు, మే 23 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో కూరగాయలు, చికెన్, కోడిగుడ్ల ధరలకు రెక్కలు రావడంతో సామాన్యుని పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా గత నెలరోజులుగా కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటడంతో వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలం వరకు కిలో 10 నుంచి 20 రూపాయలు లోపు ఉన్న పచ్చిమిర్చి ధర ఒక్కసారిగా 60రూపాయలుకు చేరుకోవడంతో పచ్చడి చేసుకుందామన్న కన్నీళ్లు తెప్పిస్తున్నాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు టమోటాలు, వంకాయలు, క్యారెట్, తదితరవి విపతీరంగా పెరిగిపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూరగాయలతో పాటు చికెన్, , కోడిగుడ్ల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య కుటుంబాల పరిస్థితి కూర చేసుకోవాలన ధరలు పెరగడం. దీంతో పాటు కోడిగుడ్డు కూడా ఒకొక్కటి 5 నుంచి 7.00 రూపాయలకు చేరుకోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఇటీవల కాలం వరకు ఎండలు విపరీతంగా ఉండటంతో కోళ్ళు విపరీతంగా చనిపోవడం దిగుబడి తగ్గడంతో కోడిగుడ్డు ధరలు ఆకాశాన్ని అంటాయని వ్యాపారస్థులు పేర్కొంటున్నారు. ప్రధానంగా గతంలో ఎప్పుడూ లేని విధంగా చికెన్ ధర రూ.320కు చేరుకోవడంతో సామాన్యుని పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గతంలో కిలోల చొప్పున కొనే వారి పరిస్థితి పావుకిలోకు దిగజారింది. అధికారులు స్పందించి కూరగాయల ధరలకు నియంత్రణ తేవాలని ప్రజలు కోరుతున్నారు.

రైతులకు విత్తనాలు పంపిణీ



విడవలూరు,మే 23, ప్రభాత వార్త : మండలం ఊటుకూరు పంచాయతీలో రైతులకు అవ గాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను వాడడం వలన అధిక దిగుబడులు రావడం జరుగుతుందని కాబట్టి ప్రతి రైతు వ్యవసాయ అధికారులను సంప్రదించి నాణ్యమైన ఎరువులను పొంది వరి సాగును పెంపొందించుకోవాలని రైతులకు తెలియజేశారు.అనంతరం పచ్చి రొట్ట విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు ,రైతులు తలదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ నిలుపుదల

నెల్లూరు, మే 23, ప్రభాతవార్త - వైద్యం : నగరంలోని ఉస్మాన్ సాహెబ్ పేట శివాలయం రథోత్సవం కారణంగా రామ్మూర్తి నగర్ సబ్ డివిజన్ పరిధిలో ఉస్మాన్ సాహెబ్ పేట శివాలయం రథోత్సవం కారణంగా రేబాల హాస్పిటల్ సబ్ స్టేషన్ పరిధిలో ఉస్మాన్ సాహెబ్ పేట, రేబాల వీధి, ప్రకాష్ నగర్, ఎన్‌డిఆర్ లేఔట్, స్టోన్ హౌస్ పేట మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని శుక్రవారం నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

సంగం సర్కిల్ పరిధిలో యాక్ట్ 30 అమలు

సంగం మే 23 ప్రభాతవార్త : సంగం సర్కిల్ పరిధిలో పోలీస్ యాక్ట్ 30 అమలులో వుందని సి.ఐ రవినాయక్ తెలిపారు. చటాన్ని ఎవ్వరు అతిక్రమించని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కౌంటింగ్‌రోజున ర్యాలీలు, సభలు,సమావేశాలకు అనుమతి లేదని అన్నారు. కౌంటింగ్‌రోజు బాణా సంచి కాల్చిన విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. 144 సెక్షన్ కూడా అమలు లో వుందని ప్రజలందరు సహకరించాలని ఆయన కోరారు. గుంపులు గుంపులుగా తిరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ తనీఖి చేసిన అధికారులు

బుచ్చి మే 23 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్‌ని జిల్లా పౌరసరఫరా సంస్థ టెక్నికల్ ఎఎం లక్ష్మీనారాయణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రికార్డులను, స్టాకు పరిశీలించారు. డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. డీలర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దారు పవన్‌కుమార్ సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల వేళ గ్రామాలలో పోలీస్ విస్తృత తనిఖీలు

కలిగిరి,మే23, ప్రభాతవార్త : ఎన్నికల అనంతరం గ్రామాలలో ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు ఘట్టి బద్రత చేపడుతున్నారు. కలిగిరి సర్కిల్ పరిదిలోని గ్రామాలలో సిఐ ఆద్వర్యంలో గ్రామాలు జల్లెడ పడుతున్నారు.ఎన్నికలు జరిగిన అనంతరం సర్కిల్ పరిదలోని సమస్యాత్మక గ్రామాలను గుర్తించిన పోలీసు అదికారులు తమ శిబ్బందితో ప్రతి గ్రామాన్ని జల్లెడ పడుతున్నారు.ఈక్రమంలో గ్రామాలలో తిరుణాళుకూడా జరుగుతుండడంతో గ్రామాలకు కొత్తవ్యక్తులు, అపరచిత వ్యక్తులు ఎవరైనా వస్తున్నారా గ్రామాలలో ఎలాంటిగొడవులు జరగ కుండా గట్టి చర్యలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కలిగిరి మండలంలోని వెలగపాడులో సిఐ పిరోజ్ ఆద్వర్యంలో పోలీస్, సిఆర్‌పి సిబ్బందితో గ్రామంలోని ప్రతి ఇంటినీ ముణ్ణంగా పరిశీలించారు.అక్కడి ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరైనా కొత్తవ్యక్తులు వచ్చారా?అని ఆరా తీశారు.పనిలో పనిగా రికార్డులు సక్రమంగా లేని ద్విచక్రవాహనాలను కూడా తనిఖీలు చేశారు.అనంతరం సిఐ మాట్లాడుతూ గ్రామాలకు ఎవరైనా కొత్తవ్యక్తులు వచ్చినా అపరిచితులు తిరుగుతున్నా పోలీసులకు సమాచార మివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో యస్ఐ సంతోష్ కుమార్ రెడ్డి, పోలీస్ శిబందిపాల్గొన్నారు.కాగా గ్రామానికి ఉదయం 6గంటలకే పోలీసులు వచ్చి ఇంటింటికీ తిరుగుతూ వివరాలు తెలుకోవడంతో ఏమి జరిగిందో ,గ్రామానికి పోలీసులు ఎందుకు వచ్చారో నని గ్రామస్తులు ఒకింత భయాందోళన చెందారు. విషయం తెలుసుకొని ఊపిరి పీల్చుకున్నారు.

నృశింహుని సేవలో జనసేన నేత నూనె మల్లిఖార్జునయాదవ్

నెల్లూరు,మే23 ప్రభాతవార్త-విద్య : నెల్లూరు రూరల్ పరిధిలోని నరసింహస్వామి కొండపై వెలసియున్న నారశింహుని బ్రహ్మోత్సవాల్లో భాగంగాస్వామి వారిని జేనసేన నేత, కార్పోరేషన్ ఆప్షన్ సభ్యులు నూనె మల్లిఖార్జున యాదవ్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా నృశింహుని బ్రహ్మోత్సవాల్లో పాలుపంచుకున్ని భక్తులకు సేవ చేయట సంతోషంగా ఉందన్నారు. ఈనెల 21 స్వామి వారికి పుష్పాలంకరణ, చేయించటంతోపాటూ గత మూడు రోజులుగా భక్తులకు ఉదయం అంబలి, మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలను తమ తర తరాలను నింటి ఆనవాయితీగా నిర్వహిస్తున్నామన్నారు. అలాగే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. అలాగే ఈ ఉత్సవాల్లో అందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూనె రుషికేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆశయాన్ని నీరుగార్చారు

ఉలవపాడు, మే 23, ప్రభాతవార్త : ఉలవపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో పరిశుభ్ర వాతావరణం నెలకొల్పాలన్న ఆశయంతో 2017లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని సంకల్పించింది. 2018లో మైనర్ పంచాయతీల్లో తప్పనిసరిగా డంపింగ్ యార్డు ఏ ర్పాటు చేయాలని ప్రత్యేక జీవోను జారీ చేసింది. దాని ఆధారంగా మేజర్ గ్రామాల్లో రూ.15 నుండి రూ.20లక్షల వ్యయంతో మైనర్ గ్రామాల్లో రూ.8నుండి రూ.10లక్షల వ్యయంతో ఈ డంపింగ్ యార్డులు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో తడి చెత్త, పొడి చెత్త విడగొట్టి వాటిని డంపింగ్ యార్డులలో ఉంచి తడి చెత్త ద్వారా ఎరువును తయారు చేయడం, పొడి చెత్తను అమ్మడం వీటి ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి ఆర్థిక పరంగా సంపదను పెంచారు. గ్రీన్ అంబాసిడర్స్ పేరుతో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. వారికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధుల నుండి నెలకు రూ.6వేలు చొప్పున ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేశారు. ఈ పక్రియను కందుకూరు నియోజకవర్గం ఉలపాడు మండలంలో ఉన్న 12 గ్రామాలకు గాను 9 గ్రామాల్లో అమల్లోకి తెచ్చారు. జగన్ ప్రభుత్వం వచ్చాక గ్రీన్ అంబాసిడర్ల పేరును క్లాప్ మిత్రలుగా మార్చారు. అయితే నిర్వహణ విషయంలో సరైన శ్రద్ద చూపకపోగా సిబ్బందికి జీతాలు నిలిపివేశారు. - నిధుల మళ్ళింపుతో మూతపడ్డ డంపింగ్ యార్డు.. గ్రామ శివారుల్లో గుట్టలుగా పడి ఉన్న చెత్తాచెదారంఁ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సొమ్మును దారి మళ్లించడం వల్ల వారికి జీతాలు ఆగిపోయాయి. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా జీతాలు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికి ఆర్థికపరంగా భారాన్ని మోపలేకపోతున్నామనే నెపంతో డంపింగ్ యార్డులపై దృష్టి పెట్టకుండా వదిలేశారు. పనిచేసే సిబ్బంది కూడా జీతాలు రావడం లేదని మానివేశారు. దీంతో ఈ పథకం పూర్తిగా నీరుగారిపోయింది. చివరికి గ్రామాల్లో పోగేసిన చెత్తాచెదారం ఆయా గ్రామాల శివారులో గుట్టలుగా పడి ఉండి అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. చెత్తాచెదారం గుట్టలు పెరిగిపోతున్నప్పుడల్లా వాటికి నిప్పు పెడుతున్నారు. ఈ గుట్టలు ఎక్కువగా ప్రధాన రోడ్డు మార్గాల పక్కనే ఉన్నాయి. వాటికి నిప్పు పెట్టినప్పుడు ప్రబలుతున్న పొగ వల్ల రోడ్డు మార్గాలు కనపడక వాహన చోదకులు ప్రమాదాల భారిన పడుతున్నారు. మూతపడ్డ డంపింగ్ యార్డులలో పిచ్చి మొక్కలు, పుట్టలు పెరగడతో పాటు వాటిలో విష జంతువులు కూడా సంచరి స్తున్నాయి. కోట్లాది రూపాయల వ్యయంతో ప్రారంభించిన ఈ ఆశయం పూర్తిగా నీరుగారిపోయింది.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SHAIK MASEERA W/o SHAIK MUHAMMAD ALI R/o 21-6-16 Jhanda Street Main Road Nellore Dist-524001 (A.P) Changed my Name to SHAIK MASEERA FAATHIMA.
(Ro.No.7873)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

కోవూరు, మే 23 ప్రభాతవార్త : పశు సంవర్ధక శాఖలో పనిచేసే పశు వైద్యులు, పశు సహాయకులు వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. స్థానిక శాంతినగర్‌లోని పశు వైద్యశాల సమావేశ మందిరంలో గురువారం సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, విడవలూరు మండలానికి సంబంధించిన పశు వైద్యులు, పశు సహాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరికీ లక్ష్యాలను కేటాయించడం జరిగిందని, వాటిని సకాలంలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ఈ వేసవి సీజన్‌లో పశు సంరక్షణపై పశు సహాయకులు వారి వారి పరిధిలో ఉన్న రైతులకు మరింత అవగాహన కల్పించేలా చూడాలన్నారు. అదేవిధంగా సబ్సిడీతో అందజేస్తున్న గడ్డి విత్తనాలను రైతులకు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పశు సహాయకులు రైతుభరోసా కేంద్రంలో ఉండి వారి వారి పరిధిలో ఉన్న రైతులకు పెయ్యదూడల ఉత్పత్తి పథకం, సెక్స్‌డ్ స్టార్టెడ్ సెమన్, మేలుజాతి పశువుల ఉత్పత్తిపై రైతుల్లో అవగాహన పెంచి వాటిపై వారు మక్కువ చూపేలా దృష్టి పెట్టాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. అనంతరం ఆర్‌బీకే పరిధిలో పశు సహాయకుల పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో పశు వైద్యులు డాక్టర్ షబానా, పశు సహాయకులు ఉన్నారు.

క్రమం తప్పకుండా ట్యాంకుల్లో క్లోరినేషన్ జరగాలి

కోవూరు, మే 23 ప్రభాతవార్త : మండలంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న ట్యాంకులను క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేసేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్ అన్నారు. కోవూరు మండలంలోని వేగూరు, ఇనమడుగు తదితర ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించి కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా ప్రతి ట్యాంక్‌ను నెలకొకసారి శుభ్రం చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దీంతో పాటు ట్యాంక్ పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి వాలులు, మోటార్లు ఉన్న ప్రాంతాల్లో ఎక్కడా కూడా అపరిశుభ్ర వాతావరణం ఉండరాదన్నారు. ఎక్కడైనా గ్రామాల్లో మంచినీటి పైప్‌లైన్లు మరమ్మతులపై గురైతే ఎంపీడీవో దృష్టికి గానీ, తన దృష్టికి గానీ తీసుకురావాలన్నారు. ఈ విషయంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

వెలుగు ఏపీఎంపై రహస్య విచారణ

కోవూరు, మే 23 ప్రభాతవార్త : కోవూరు సంఘమిత్ర కార్యాలయంలో ఇన్‌చార్జి ఏపీఎంగా పనిచేస్తున్న వెంకటస్వామి ఇటీవల జరిగిన ఎన్నికల సంగ్రామంలో అధికార పార్టీకి సహకరించాలని , తాను వంద శాతం ఉద్యోగంలో 30 శాతం ప్రభుత్వానికి పనిచేస్తే .. 70 శాతం పార్టీకి పనిచేస్తానని పలువురు వీవోఏలతో మాట్లాడిన సంభాషణ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ మేరకు టీడీపీ నాయకులు ఆడియో సంబంధిత వీవోఏతో సమాచారం తీసుకుని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయితే ఎందుకో ఎన్నికల సమయంలో నోడల్ అధికారిగా వ్యవహరించిన కోవూరు ఎంపీడీవో శ్రీరామాంజనేయులు ఈ ఆడియో ఎన్నికల కోడ్‌కు ముందుదని, దీనిపై ఆశించిన మేర విచారణ చేపట్టలేదని భావించిన టీడీపీ నాయకులు ఈ విషయాన్ని మరలా లిఖిత పూర్వకంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు బుధవారం అర్ధరాత్రి వరకు తహసీల్దార్ కార్యాలయంలో వెలుగు ఇన్‌చార్జి ఏపీఎం వెంకటస్వామిపై సంబంధిత వీవోఏలతో తహసీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో శ్రీరామాంజనేయులు సుధీర్ఘ విచారణ చేపట్టినట్లు సమాచారం. అనంతరం గురువారం ఈ నివేదికను కోవూరు ఎన్నికరల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్‌కు అందజేసినట్లు తెలియవచ్చింది. మొత్తం మీద ఈ వ్యవహారంపై టీడీపీ నాయకులు గట్టి పట్టుదలతో ఉన్నారు. అవసరమైతే ఈ విషయాన్ని హైకోర్టులో కూడా కేసు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

పెట్రోల్ బంకులలో లూజు విక్రయాలు బాటిళ్లలో చేస్తే చర్యలు

బిట్రగుంట, మే 23 ప్రభాతవార్త సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పెట్రోల్ బంకులలో బాటిళ్లు, క్యాన్లలో పెట్రోలు విక్రయిస్తే కఠిన చర్యలు వుంటాయని బిట్రగుంట పోలీసులు హెచ్చరిస్తున్నారు. పెట్రోలు బంకుల నుంచి పెట్రోలును లూజుగా తీసుకెళ్లే వారిపైన, విక్రయించిన పెట్రోల్ బంకుల యాజమాన్యాలపై చర్యలు వుంటాయని తెలిపారు. అవసరమైతే పెట్రోల్ బంకుల లైసెన్సులు కూడా రద్దవుతాయని హెచ్చరించారు. పెట్రోలు కావాల్సిన వారు వాహనాలను బంకుల వద్దకు తీసుకెళ్లి నింపుకోవాలని సూచిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలను పెట్రోలు బంకుల యాజమాన్యాలకు తెలియజేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

అంకమ్మ తల్లి దేవస్థానం వార్షికోత్స వేడుకలు

కలువాయి మే 23 ప్రభాతవార్త మండలకేంద్రమైన కలువాయిలోని యాదవపాళెంలో వెలిసియున్న శ్రీ అంకమ్మ తల్లికి గురువారం వార్షికో త్సవ వేడుకలను ఆప్రాంత వాసులు అంగరంగ వైభవంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా అంకమ్మ తల్లికి విశేష అలంకరణ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.మధ్యహ్నాం పెద్దఎ త్తున భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించా రు.రైతులు వరి కోతలు పూర్తి అయిన తరువాత అంక మ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరపడం,పొంగళ్ళు పొంగిచడం ఆలయంలో ప్రత్యేకత,ప్రదూష కాలాలలో ఆప్రాంత వాసులకు ఎటువంటి ఆటంకాలు కలింగించ కుండా అంకమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయ ని,భక్తులను కొంగు బంగారంగా కాపాడుకుంటుందని ఆప్రాంత వాసులకు నమ్మ కం. ఈకార్యక్రమంలో యువ కులు, పెద్దలు, మహిళలు, పెద్దఎత్తున పాల్గొని అమ్మ వారి సన్నిదినందు సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ, మంచినీరు వెజిటబుల్ పలావ్ పంపిణీ

కావలి, మే 23 ప్రభాతవార్త ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం కావ లి పట్టణం ఒంగోలు బస్టాండ్ వద్ద ఏర్పా టు చేసిన చలివేంద్రంలో కావలి పట్టణానికి చెందిన పేరూరి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం గాదం శెట్టి స్వాములు, కుటుంబ సభ్యులు పాదర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం చల్లని మంచినీరు, మజ్జిగ, వెజిటబుల్ పలావ్ బాటసారులకు, వాహనదారులకు అందించారు. ఈ సందర్భంగా దాతలకు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం బాధ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం సభ్యులు అనుమాలశెట్టి కామాక్షి, అమరా కామాక్షి, వాసవి సభ్యులు పబ్బిశెట్టి కళ్యాణి, ఇన్నమూరి శ్రీలత, చెన్నా కొండలు, పాదర్తి ప్రసాద్, పాదర్తి నాగరాజు, గాదంశెట్టి స్వాములు, రాఘవరావులు పాల్గొన్నారు.

మత్స్యకార గ్రామాలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా పోలీసులకు సహకరించాలి

కావలి రూరల్, మే 23 ప్రభాతవార్త : మత్స్యకార గ్రామాలలో జూన్ 4వ తేది ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు దిగకుండా పోలీసులకు సహకరించాలని కావలి డిఎస్పీ వెంకట రమణ పిలుపునిచ్చారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట సెంటర్‌లో గురువారం మత్స్యకార నేతలకు, మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పీ వెంకట రమణ మాట్లాడారు. కావలి రూరల్ మండలంలో తుమ్మలపెంట పెద్ద గ్రామమని తెలిపారు. ఈ గ్రామంపై తనకు ప్రత్యేకమైన దృష్టి వుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఈ గ్రామంలో గొడవలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. ఈ గ్రామానికి సెంట్రల్ ఫోర్స్‌ను కూడా పంపడం జరిగిందన్నారు. అయినప్పటికీ కూడా కొందరి దుందుడుగు చర్య వల్ల ఒక ఎలక్షన్ కేసు నమోదైందన్నారు. జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ ఇటీవల మీ గ్రామానికి వచ్చి స్వయంగా మీతో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ రోజు మళ్లీ డివిజన్ స్థాయిలో నేను, కావలి ఆర్డీవో శీనానాయక్, రూరల్ సిఐ కె.శ్రీనివాసరావుగౌడ్, తహశీల్దార్ రావడం జరిగిందన్నారు. మేము ఏమి చెప్పినా కూడా మీ మంచి కోసమే చెబుతామన్నారు.ఎన్నికలు అయిపోయాయి మీకు ఇష్టమైన వారికి ఓట్లు వేసుకున్నారని తెలిపారు. గొడవలు పడవద్దని మళ్ళీమళ్లీ చెప్పడానికే వచ్చామన్నారు.గొడవలకు వెళ్లితే మీపై కేసులు నమోదమవుతాయన్నారు. దీని వల్ల మీ జీవితాలు నాశనమవుతాయన్నారు. ఒక్కసారి కేసుల్లో ఇరుక్కుంటే పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. మీ గ్రామాల కట్టుబాట్లు కోర్టుల ముందు చెల్లవని ఈ విషయాన్ని గుర్తించి ఎటువంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలన్నారు. మీ సమస్యలు ఏమైనా వుంటే తెలియజేస్తే మేము పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జూన్ 4వ తేది ఎన్నికల కౌంటింగ్ వుందన్నారు. కౌంటింగ్ అయిన తర్వాత గ్రామంలో ఎవరు కూడా ఊరేగింపులు చేయకూడదన్నారు. పోలీస్ 30 యాక్ట్, 144 సెక్షన్ అమలు వుందన్నారు. కౌంటింగ్ రోజున ఊరేగింపులు కానీ బాణాసంచా కాని కాల్చకూడదన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మీరంతా మాకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ రోజున ఎటువంటి అల్లర్లకు, ఘర్షణలకు, వివాదాలకు పోకుండా ఇళ్ళల్లోనే వుండాలన్నారు. ఊరేగింపులు, బాణాసంచా కాల్చడం నేరమన్నారు. కావున మీరంతా తమకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార నేతలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

ఉలవపాడు, మే 23, ప్రభాతవార్త : కందుకూరు డివ్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రియంవదా కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. మన్నేటికోట ఉలవపాడు ఆత్మకూరు కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 8 సచివాలయాల పరిధిలో జరుగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించి టీబీ వ్యాధి రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ టీకా వేయడం జరుగుతుందని అలాగే దీర్ఘకాలిక వ్యాధులు కలిగినటువంటి 16 సంవత్సరాలు దాటిన వారికి కూడా టీకా తప్పకుండా వేయించుకోవాలని అలాగే 60 సంవత్సరాలు దాటిన వారందరూ కూడా ఈ టీకా వేయించుకోవాలని ప్రజలకు వివరించారు. అలాగే ఈ టీకా గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశాలకు సూచించడం జరిగింది. తదుపరి కరేడు ప్రాథమి ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరేడు వైద్యాధికారిణి డాక్టర్ రమ్యజ్యోతి, ఎంపీహెచ్ఈఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ టీకా ప్రతి గురువారం అన్ని సచివాలయాల పరిధిలో వేయడం జరుగుతుందని మరింత సమాచారం కొరకు మీ గ్రామ ఆశా కార్యకర్తను ఏఎన్ఎంని సంప్రదించవలెనని తెలియజేశారు.

ట్రాపిక్‌పై దృష్టి పెట్టండి

కలిగిరి, మే23, ప్రభాతవార్త: కలిగిరి పోలీసులూ ట్రాపిక్‌పై కాస్త దృష్టి పెట్టండటూ కలిగిరి ప్రజలు కోరుతున్నారు.కలిగిరి, కొండాపురం,వింజమూరు, జలదంకి , ఏయస్‌పేట మండలాలలకు కేఏంద్ర బిందువైన కలిగిరిలో ట్రాపిక్‌తోనిత్యంప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతిరోజూ వందలాది వాహనాలు, కలిగిరి రోడ్లపై తిరుగుతున్నాయన్నారు. గతంలో కలిగిరి కూడళ్లల్లో పోలీస్‌లు విదులు నిర్వహించేవారన్నారు. గత సంవత్సరకాలంగా పోలీసులు రోడ్లపైకి రావడంలేదని దానితో ప్రతిరోజూ ట్రాపిక్‌తో ప్రజలు, ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉదయం 6గంటలకే కలిగిరిలో ట్రాపిక్ ఆటంకాలు కలిగిస్తున్నాయని అద్దదిద్దంగా ఆటోలు, ద్విచక్రవాహనాలమధ్య ప్రజలు ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారన్నారు. ఇక బస్టాండ్ సెంటర్లో వ్యాపారస్తులు ఉదయం 8గంటలవరకూ నడిరోడ్డమీద వ్యాపారాలు చేస్తుండడంతో వాహన దారులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. బస్టాందుకు కూత వేటు దూరంలోపలే పోలీస్ స్టేషన్ ఉన్నా ఇబ్బందులన్నీ పోలీసులకుకళ్లఎదుటే కనిపిస్తున్నా పట్టించుకోవడంలేదనే విమర్శలు భంలంగా వినిపిస్తున్నాయి.కొండాపురం రోడ్డు ,బస్టాండు సెంటరులో ప్రతినిత్యం జరిగే ట్రాపిక్ ఇబ్బందులను పోలీసులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కనుల పండుగగా శ్రీ సత్యనారాయణస్వామి ఆలయంలో శాంతి కళ్యాణం



కావలి, మే 23 ప్రభాతవార్త : కావలి రామ మూర్తిపేటలో వేంచేసి వున్న శ్రీ సత్యనారా యణ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా 4వ రోజైన గురువారం 7 గంటలకు పెండ్లికుమారుని సేవ, అభిషేకం, 8 గంటలకు హోమం నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకు కనుల పండుగగా శాంతి కళ్యాణం నిర్వహి ంచారు.వేదపండితులు కమనీయంగా శాంతి కళ్యాణాన్ని జరిపించారు.పెద్ద సంఖ్యలో భక్తులు శాంతి కళ్యాణాన్ని తిలకించారు. రాత్రి 7 గంటలకు హోమం, పూర్ణాహుతి, 8 గంటలకు గజవాహన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు సామూహిక సత్యదేవ వ్రతాలు, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం జరుగుతుందని ఆలయ అర్చకులు డి.శ్రీనివాసాచార్యులు తెలిపారు. రాత్రి 7 గంటలకు స్వామి వారికి ఏకాంత సేవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

శ్రీరామమందిరంలో మండల పూజలు

కలువాయి మే 23 ప్రభాతవార్త కలువాయిలోని బజారు వీధిలో ఇటీవల నూతనంగా నిర్మించన శ్రీసీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి దేవస్థానం నందు గురువారం మండల పూజలు చివరి రోజు సందర్భంగా స్వామి అమ్మవార్లకు విశేషంగా పూజలు నిర్వహించారు. ఇందులో భాగాంగా స్వామి అమ్మవార్లకు, అదే విధంగా ఆలయ కలశగోపురంలకు అభిషేకాలు ,యజ్ఞహోమాదాలు నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేదపండితులు నిర్వహించగా భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పునఃప్రారంభం అనంతరం 41 రోజులుపాటుప్రతిరోజు ఉభయకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు విశేషంగా పాల్గొని భజనలు, సహస్రనామార్చనలు నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమాలకు మండెపు రాంగోపాల్, శిరిషా దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

గరుడ వాహనంపై ఊరేగిన శ్రీ ప్రసన్నుడు

బిట్రగుంట, మే 23 ప్రభాతవార్త : బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వ రస్వామి దేవస్థానంలో గురువారం వైశాఖ పౌర్ణమి సందర్భంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామికి గరుడ సేవ ఉత్సవాన్ని నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగానే ప్రతి మాసంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని గరుడ వాహనంపై ఉత్సవం నిర్వహించడం తెలిసిందే. ఈ ఉత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇవో అరవ రాధాకృష్ణ,ఆలయ ప్రధాన అర్చకులు ఈపూరు సత్యనారాయణాచార్యులు పాల్గొన్నారు.

గరుడ సేవలో అలరించిన కోదండరాముడు

కోవూరు, మే 23 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూ జలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. గురువారం స్వామివారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం కోవూరు పురవీధుల్లో ఊరేగి భక్తులను కనువిందుచేశారు.మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవం

పెంచలకోన(రాపూరు),మే23ప్రభాతవార్త :ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో బాగంగా నాల్గవ రోజైన గురువారం సాయంత్రం 6 గంటలకు స్వామి వారికి రథోత్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ముందుగా స్వామి వారి రథం ముందు ఉభయకర్తలు తెగచర్ల గ్రామానికి చెందిన బొడ్డు వేణుగోపాల్ రెడ్డి పూజలు నిర్వ హించారు. అనంతరం స్వామి,అమ్మవార్లఉత్సవ మూర్తులను రథంపై వుంచి భక్తుల గోవింద నామస్మరణల మధ్య కోనలోని మాధవీదులలో వైభవంగా రథోత్సవం నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారి రథోత్సవంలో పాల్గొని స్వామి,అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాపూరు సిఐ మద్దిశెట్టి సుబ్రమణ్యం,ఎస్ఐ మాల్యాద్రిలు,ఇతర పోలీసు సిబ్బందితో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ ఉప కమిషనర్ కె. విజయ సాగర్ బాబు,చెంగాళమ్మ దేవస్థానం ఎసి,బ్రహ్మోత్సవాల పర్యవేక్షకుడు డబ్బుగుంట వెంకటేశ్వర్లు,దేవస్థానం ఎఇ వినోద్ ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, నరసింహ, ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, నాగరాజ స్వామి తదితరులున్నారు.

కోన మాధవీధులలో గజవాహనంపై శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి

పెంచలకోన(రాపూరు),మే23ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో బాగంగా నాల్గవ రోజైన గురువారం కోనలోని మాధవీదులలో శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారికి గజవాహనోత్సవంనిర్వహించారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని గజవాహనంపై వున్న స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. రాత్రి 12.05కి స్వామి వారికి ఏకాంత సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ కె. విజయ సాగర్ బాబు,చెంగాళమ్మ దేవస్థానం ఎసి,బ్రహ్మోత్సవాల పర్యవేక్షకుడు డబ్బుగుంట వెంకటేశ్వర్లు,దేవస్థానం ఎఇ వినోద్ ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, నరసింహా, ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, నాగరాజ స్వామి తదితరులున్నారు.

భక్తుల కొంగు బంగారం జొన్నవాడ కామాక్షితాయి

28 నుండి బ్రహ్మోత్సవాలు

బుచ్చి మే 23 ప్రభాతవార్త బ్రహ్మండాది పురణాలలో ప్రశంసించబడిన పావనీ పినాకినీ నదీతీరాన వెలిసియున్న దివ్యవక్షేత్రమే జొన్నవాడ. అశేష భక్త జనవాహిని కోర్కెలు తీర్చే కొంగు బంగారం అని కీర్తింపబడుతున్న కామితార్థప్రధాయిని కామాక్షితాయి. ఈ దివ్వక్షేత్రం చరిత్ర విన్నవారికి, స్వామి అమ్మవారిని దర్శించుకున్నవారికి సకల శుభాలు కలుగు తాయి.ఈ ఆలయ చరిత్ర ఎంతో ప్రశస్తమైనది. త్రేతాయుగమున కశ్యబ్రహ్మ యజ్ఞమొనరించిన ప్రదే శం కావునా ఈ యజ్ఞవాటికను జన్నవాడ అన్నపే రుతో పిలువబడుతోంది. కామాక్షితాయిని జగద్గు రు ఆదిశంకరాచార్యులు సేవించారని ప్రతీతి. శ్రీమల్లి కార్జునస్వామి కామాక్షితాయి దేవస్థాన సన్నిధిరేవు కశ్యపతీర్థమని అందు స్నానమాచరించిన సకలదో షాలు హరించిపోతాయని చెప్పబడు తున్నది. బ్ర హ్మర్షియైన కశ్యపబ్రహ్మ ఒకనాడు కర్మభూమియగు భూలోకమునకు వచ్చి వేదాద్రిని (నరసింహ కొండ),పినాకిని నది (పెన్నానది)ని దర్శించుకొని అక్కడ యజ్ఞం చేసిన మంచిదని తలచి వేదాద్రికి పెన్నకు ఉత్తరమున ఉన్న భూమిని యజ్ఞవాటికగా చేసు కొని యజ్ఞవాటిక యందు గార్హస్పత్య ముఖ ను అగ్నిని నిర్మించుకొనెను. దానికి తూర్పున పినాకిని, దక్షణమున (తల్పగిరి రంగనాధస్వామి) ఆవా హనీయము అగ్నిని యేర్పరచుకొనెను.వేదాద్రి యందు దక్షిణాగ్నిని నెలకొల్పను. ఈమూడు త్రేతా గ్నుల నబడును,బ్రహ్మర్షణముంగా కశ్యప మహర్షి యజ్ఞం పూర్తి చేసెను.త్రివిధములైన ఆ అగ్ని కుం డములలో గార్హస్పత్యాగ్ని కుండము నుండి వెలువడిన తేజస్సు దశదిశల వ్యాపించినది. ఈ తేజ స్సును చూసి అన్ని లోకములు స్తోత్రములు చేయసాగిన్‌వి. ఆస్తోత్రములతో బాటు ఆ తేజస్సు వెంబడి ఆ కుండము నుండియే ఈశ్వరుడు శ్రీమల్లికార్జునస్వామి పేర ఆవిర్భావం జరిగినది. జొన్న వాడలో ఆరీతన మల్లికార్జునస్వామి వారు అవతిరంచెనని సూతుడు చెప్పగా విని శౌనకాది మహాము నులు కామాక్షితాయి మల్లికార్జునస్వామి వారిని చేరిన విధములు తెలుపమని కోరారు.కైలాసమునందు పరమేశ్వరుడు కానరాక పార్వతీదేవి అన్వేషణ ప్రారంభించగా చివరకు జొన్నవాడలో ఉన్న విషయం తెలుసుకొని అక్కడికి చేరుకుంది. ఉద్యానవనమున వేంచేసి యున్న పార్వతీదేవి జాడ తెలుసుకొని ఆద్యంత రహితుడైన శ్రీమల్లికార్జునస్వామి స్వయముగా పార్వతిదేవిని చేరుకొని ఈయజ్ఞవాటిక జొన్నవాడను వదలి వెళ్ళుటకు నాకు మనస్సు రాకున్నదని చెప్పను.నాకొరకు నీవు కూడా ఇక్కడే ఉం డమని కామాక్షితాయిగా ప్రసిద్ధిగాంచి భక్తులను రక్షించమని కోరెను. ఆనాటి నుండి పార్వతీదేవి కామా క్షితాయిగా పిలువబడుతు భక్తులు కొర్కెలు తీర్చు తుంది. ఆలయంలో స్వామి,అమ్మవారికి ఎదురుగా రెండు ధ్వజస్తంబాలు ఉండడం విశేషం.బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహణం రోజు కొడిముద్దకోసం పిల్లలులేని వారు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రసాదంగా తింటుంటారు.అమ్మవారు భక్తులకు స్వప్నంలో కనబడి భక్తుల కోర్కెలు తీరుస్తుంటారు. ఈనెల 28 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయి జూన్ 7 వరకు జరగనున్నాయి. మే 28 న అంకురార్పణ, 29న ధ్వజారోహణం, 30 వ తేది శేషవాహ నోత్సవం,31 వ తేది పురుషామృగవాహనం, జూన్ 1 వ తేది సింహవాహనం,2 న హంసవహ నోత్సవం,3 వ తేది రావణాసేవ,4 వ తేది వెండి నందిసేవ,5 రథోత్సవం,6 కళ్యాణోత్సవం, తెప్పోత్సవం, 7 ధ్వజ అవరోహణం, అలకలతోపు, అశ్వవాహనం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ ఇఒ విరుపాయుల గిరికృష్ణ పిలుపునిచ్చారు.